ఢిల్లీలో ఉప్పాడ చీరల ప్రదర్శన

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఈ నెల 7 నుంచి ఢిల్లీలో ఎపి చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు చేపట్టారు. చేనేత సహకార సంఘాలుఉత్పత్తులను అమ్ముకోవడానికి ఏర్పాట్లను ఎపి ప్రభుత్వం కల్పించింది. ఉప్పాడ, వెంకటగిరి, చీరాల, మంగళగిరి, ధర్మవరం, పులగుర్తి, ఎమ్మిగనూరు, పెదన, మొదలైన అన్ని చేనేత, హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ చేనేత మంత్రిత్వశాఖ అభివద్ధి కమిషనర్ డాక్టర్ బీనా, సినీ హీరోయిన్ కుష్బూ ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఉప్పాడ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు కాకి గంగాధర్ వద్ద హీరోయిన్ కుష్బూ ఉప్పాడ జాంధాని చీరలు కొనుగోలు చేశారు.

అవే బ్రాండ్లు... అవే ధరలు...

- మందుబాబులను వదలని ధరల కిక్కు
- నూతన పాలసీ వచ్చినా పాత రేట్లతోనే విక్రయాలు
- అందుబాటులోకి రాని నాణ్యమైన మద్యం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చినట్లుగానే కూటమి సర్కార్ పాత మద్యం పాలసీని రద్దు చేసి కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ షాపులు దక్కించుకునేందుకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. లాటరీ ద్వారా షాపుల కేటాయింపు కూడా జరిగింది. బుధవారం నుంచి కొత్త షాపులు ప్రారంభమయ్యాయి. గతంలో చంద్రబాబు హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల నాణ్యత గల బ్రాండ్లు అందుబాటులో ఉంటాయని, ధరలు తగ్గుతాయని ఆశించిన మందుబాబులు భంగపాటుకు గురయ్యారు. తమకు నచ్చిన బ్రాండ్ల కోసం ఎదురు చూసిన మద్యం ప్రియులు నిరాశకు గురయ్యారు. 2019 నుంచి నిన్న, మొన్నటి వరకూ దొరికిన బ్రాండ్లే కొత్త మద్యం పాలసీ వచ్చిన తర్వాత కూడా ప్రస్తుతం దొరుకుతుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైగా మద్యం ధరలు భారీగా తగ్గుతాయని చంద్రబాబు ప్రకటించినప్పటికీ పాత ధరలే అమలవుతున్నాయి.

కూటమి ప్రభుత్వం నూతన పాలసీలో భాగంగా కాకినాడ జిల్లాలో 155 ప్రయివేటు మద్యం దుకాణాల్లో తాజాగా విక్రయాలు ప్రారంభమయ్యాయి. మద్యపాన నియంత్రణ పేరుతో వైసిపి సర్కారు మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించేలా పాలసీను అమలు చేసింది. ధరలను భారీగా పెంచి విక్రయించింది. క్రమంగా మద్యాన్ని దూరం చేయాలనే ఆలోచనలో భాగంగానే ధరలు పెంచామంటూ చెప్పొకొచ్చింది. చాలా వరకూ పాత బ్రాండ్లను పూర్తిగా పక్కన పెట్టి కొత్త బ్రాండ్లను తీసుకొచ్చి విక్రయాలు జరిపింది. నాసిరకం బ్రాండ్లపై మందుబాబుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు వైసిపి అమలు చేసిన మద్యం పాలసీని తీవ్రస్థాయిలో విమర్శించారు. మందు బాబులను ఆకట్టుకునే పనిలో భాగంగా తాము అధికారంలోకొచ్చిన వెంటనే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అనుకున్నట్టే నూతన మద్యం పాలసీని తీసుకొచ్చి ప్రయివేటు దుకాణాలు ఏర్పాటు చేయించారు.

సామర్లకోటలోని ఐఎంఎల్ డిపో వద్ద మద్యాన్ని వాహనాల్లోకి లోడింగ్ చేస్తున్న హమాలీలు

ఈ నేపథ్యంలో సామర్లకోట ఐఎంఎల్ డిపో నుండి కొత్తగా మంజూరైన షాపులకు మద్యం సరఫరా అవుతుంది. దుకాణదారులు మంగళవారం రాత్రికే వాహనాలను ఐఎంఎల్ డిపోకు చేర్చారు. తీరా చూస్తే నాణ్యమైన మద్యం గానీ, అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులోకి రాకపోవడంతో వ్యాపారులు కంగుతిన్నారు. పైగా పాత ధరలకే మద్యం విక్రయించాలని ప్రభుత్వం చెబుతోంది. ఈ నేపథ్యంలో మద్యం ధరలు తగ్గాయనుకుని దుకాణాలకు వస్తున్న వారికి నిరాశ తప్పలేదు. మద్యం ధరల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో పలు చోట్ల విక్రేతలతో వాగ్వాదానికి దిగుతున్నారు. రూ. 99కే మద్యం జిల్లాలో ఎక్కడా అందుబాటులోకి రాలేదు. రూ.130 కనీస ధర ఉన్న రకమే చాలా చోట్ల విక్రయించారు.

మద్యం వ్యాపారులకు 20 శాతం మార్జిన్ ఇస్తున్నట్లు మాత్రం ప్రభుత్వం చెబుతోంది. ఆ మేరకు విక్రయాలు సైతం జరుగుతున్నాయి. అయితే పాత ధరలు, పాత బ్రాండ్లు ఎప్పటి వరకూ కొనసాగుతాయనేది ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఈ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

జిజిహెచ్ సమగ్రాభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు వైద్య సేవలందిస్తున్న కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని సమగ్రంగా అభివద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. బుధవారం ఆయన జిజిహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఒపి బ్లాకు వద్ద ఒపి రిసీప్ట్ ఇచ్చే విధానాన్ని వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డు ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఎంఆర్ఐ యూనిట్, ఎక్స్ రే యంత్రాల పనితీరు, కాన్సర్ విభాగంలో రేడియేషన్, కిమోథెరపీ చికిత్సల వివరాలపై ఆరా తీశారు. వివిధ వార్డులలో మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు ప్రతిరోజు ఫోటోలు పంపించాలని సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం న్యూరో సర్జరీ, న్యూరో మెడిసిన్ విభాగాలను పరిశీలించారు. అవసరమైన పరికరాలు, సిబ్బంది ఖాళీల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నరాల బలహీనతను గుర్తించేందుకు అవసరమైన ఎన్‌సిఎస్, ఇఇజి యంత్రాల అవసరతను జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, న్యూరో వైద్య సిబ్బంది ఈ కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు.కాథ్ ల్యాబ్, ట్రామాకేర్ యూనిట్లలో అవసరమైన పరికరాలు, సిబ్బంది నియామకంపై తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జనరల్ సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గుండె జబ్బుల చికిత్స విభాగం తదితర విభాగాలను పరిశీలించి, వివిధ వార్డుల్లోకి అవసరమైన యంత్ర పరికరాలు, సిబ్బంది ఖాళీల వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఓటీ మిషన్లు, లైట్స్, ఓటీ బెడ్స్, ఎసీ, ఆపరేషన్ థియేటర్ లోని ఇతర పరికరాలు, లిఫ్ట్ సౌకర్యం, సిబ్బంది అవసరతను వివిధ విభాగాల వైద్యాధికారులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. కలెక్టర్ వెంట జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీనివాసు, ఆర్ఎంఒ డాక్టర్ అనిత, ఎమర్జెన్సీ, ఆర్థోపెడిక్ విభాగాల అధిపతులు డాక్టర్ కె.సత్యవాణి, డాక్టర్ విఠల్ సిహెచ్.రత్నరాజు పాల్గొన్నారు.

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

సౌత్ కరోలినా యూనివర్సిటీతో ఎంఒయు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ బుధవారం అకడమిక్ సహకారాన్ని ప్రోత్సహించడానికి యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్‌స్టేట్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా విద్య, పరిశోధ, సాంస్కతిక మార్పిడిలో అంతర్జాతీయ సహకారం పెంపొందించేందుకు అవకాశం కలుగుతుంది. యుఎస్ఎలోని సౌత్ కరోలినాలోని స్పార్టన్‌బర్గ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా ఆఫ్ స్టేట్‌లో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.సతీష్ రెడ్డి తెలిపారు. ఈ ముఖ్యమైన భాగస్వామ్యం రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, ద్వంద్వ డిగ్రీ సమర్పణలు, జంట కార్యక్రమాలు మరియు అధ్యాపకుల అభివద్ధి కార్యక్రమాలతో పాటు విద్యాపరమైన సహకారాన్ని మెరుగు పరచడం, విద్యార్థి అధ్యాపకుల మార్పిడిని సులభతరం చేయడం సాంస్కతిక మార్పిడి కార్యక్రమాలు ప్రోత్సహించడానికి ఎంతగానో తోడ్పడుతుందని సతీష్ రెడ్డి తెలిపారు. 2024 అక్టోబరు 16వ తేదీ సూరంపాలెంలో ఆదిత్య విశ్వవిద్యాలయంలో రెండు విశ్వవిద్యాలయాలకు చెందిన నాయకత్వ బృందాలు హాజరవడంతో అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎస్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ పిఎస్.రంజిత్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ మొహమ్మద్ తాజ్ ఆదిత్య పాల్గొన్నారు.

ఒప్పందం కుదుర్చుకుంటున్న ఆదిత్య సిబ్బంది, కరోలినా యూనివర్శిటీ సిబ్బంది

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉండాలని బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకష్ణ అన్నారు. వియిల్ పౌండేషన్, బెంగుళూర్ వారిచే మహాత్మా గాంధీ దేశ్ సేవా పురస్కార్ అవార్డ్ అందుకున్న కంపర వీణరావు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అశ్విని మణిమాలను బుధవారం బాలవేదిక ఘనంగా సత్కరించింది. ప్రముఖ కవి మాకినీడి సూర్య భాస్కర్ సౌజన్యంతో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. ఈ సందర్భంగా బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ మాట్లాడుతూ జ్ఞానం ఇచ్చేది గురువు ఒక్కడే అని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో అశ్విని మణిమాల కృషి అభినందనీయమని తెలిపారు. సిసిఆర్‌టి జిల్లా రిసోర్స్‌పర్సన్ కెవిఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని తద్వారా రేపటి పౌరులను తయారు చేయాలని కోరారు. మున్సిపల్ బాలర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పివి.సత్యనారాయణ రాజు, ఎంజి మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం.కృష్ణమోహన్, రత్న శేఖర్, సాయిబాబా, విఎస్‌వి.రమణమూర్తి, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం హుండీలను బుధవారం లెక్కించారు. 210రోజులకు మొత్తం రూ.46,28,750 ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీల లెక్కింపులో దేవస్థాన సహాయ కమిషనర్, ఆలయ ఇఒ పి.విశ్వనాథరాజు, వి.ఫణి కుమార్ పాల్గొన్నారు.

19న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-పెద్దాపురం

పట్టణ పరిధిలోని శెట్టిగపేట 29వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ వర్కర్ పోస్టు భర్తీకి 3 దరఖాస్తులు వచ్చాయని ఐసిడిఎస్‌సిడిపిఒ జి.ఉష తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ ముగ్గురికీ ఈ నెల 19న ఆర్‌డిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారన్నారు.

టిడిపి బూత్ ఇన్‌ఛార్జి సస్పెన్షన్

ప్రజాశక్తి - కిర్లంపూడి

శృంగారాయునిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త, బూత్ ఇన్‌ఛార్జి అల్లుమళ్ళ నారాయణరావు (బాబీ)ను తెలుగు దేశం పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు తెలిపారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విధానాలకు విరుద్ధంగా, పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందున క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్టు తెలిపారు.

కార్టూ'నిజం'



పలు గ్రామాల్లో పల్లె పండుగ

పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు ప్రారంభించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఏలేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.66 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆమె సిరిపురం, పేరవరం, భద్రవరం, లింగంపర్తి గ్రామాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కాజులూరు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మండలంలోని సెలపాక, తణుకువాడ, మతుకుమిల్లి, బంధనపూడి, టి.మామిడాడ, తర్లంపూడి పెనుమల్ల, తనుమల్ల గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ రాంబాబు, పంచాయితీ సర్పంచులు డేగల తిరుమలవేణి, పెట్టా వీరనాయుడు, నరాల బాలరాజు, పోతు గనిరాజు, పోతుల భవాని, సూరంపూడి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

గండేపల్లి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మురారి, గండేపల్లి, మల్లేపల్లి, ఉప్పలపాడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహనరావు, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, జాస్తి వసంత్, యలమాటి కాశి సుంకవల్లి రమేష్, అడబాల ఆంజనేయులు, బోండా శ్రీనుబాబు, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దారు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్నవరం తుని ఎంఎల్ఎ యనమల దివ్య చోడిపల్లె పేట తదితర గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల రాజేష్, అలిగల నరసింహుమూర్తి, ఎంపిడిఒ ఎంపిడిఒ రాజేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

గండేపల్లిలో శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ నెహ్రూ

కాజులూరులో పాల్గొన్న మంత్రి తండ్రి సత్యం

తొండంగిలో శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ దివ్య

ఛాంపియన్‌షిప్‌నకు ఎంపికైన ఆదిత్య విద్యార్థిని నాగసాయి

అథ్లెటిక్స్ సౌత్‌జోన్ పోటీలకు ఆదిత్య విద్యార్థిని

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య విశ్వవిద్యాలయం ఇసిఇ విభాగానికి చెందిన జి.పుష్యమి నాగ సాయి 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు ఎంపికయ్యింది. ఈ క్రీడా పోటీలు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్నారు. ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి నాగసాయిని అభినందించి మాట్లాడారు. పుష్యమి మంచి ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ప్రదర్శనతో విజేతగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి పుష్యమికి క్రీడా శిక్షకులు జివి.ప్రతాప్ రెడ్డి, బి.అఖిల్, శారీరక విద్యా విభాగాధిపతి డాక్టర్ ఎన్.రవి అందించిన శిక్షణ ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను మరింత మెరుగు పరుచుకుని, విశ్వవిద్యాలయం గర్వించదగిన స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

పల్లె పండుగలో భాగంగా గురువారం మూడు గ్రామాల్లో రూ.2.2 కోట్ల ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే సిమెంట్ రోడ్లకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శంకుస్థాపన చేస్తారని ఎంపిడిఒ శ్రీలలిత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ కాండ్రకోట గ్రామం గోపాలకృష్ణ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి, గోరింట గ్రామంలో చిన్న రామాలయం వీధిలో రూ.45 లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డుకు, రూ.45 లక్షలతో నిర్మించే మల్లం రోడ్డుకు, వడ్లమూరు గ్రామంలో శ్రీనివాస్ వీధిలో రూ.50 లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డుకు, పరమేశ్వర రావు వీధిలో రూ 50 లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డుకు ఆయన శంకుస్థాపనలు చేస్తారన్నారు.

20న సైన్స్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం రామారావు పేటలో నిర్వహిస్తున్న ఎసిటి సైన్స్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 20న రామారావుపేటలోని బ్రాహ్మణ సేవా సంఘ భవనంలో నిర్వహిస్తున్నట్టు సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా 5, 6, 7 తరగతుల విద్యార్థులు జూనియర్స్‌గా 8, 9, 10 తరగతుల విద్యార్థులు సీనియర్స్‌గా సైన్స్ ప్రయోగాలు, మ్యాథ్స్ క్విజ్ పోటీలు నిర్వహిస్తారన్నారు. అనంతరం అల్లమరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లమరాజు రామశాస్త్రి అధ్యక్షతన జరిగే సభలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సభలో ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, క్రియా సెక్రెటరీ ఎస్ఎస్ఆర్.జగన్నాథరావు పాల్గొంటారన్నారు. ఈ సభలో విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు.

కొత్తషాపుల్లోనూ పాతబ్రాండ్లే...

ప్రజాశక్తి- తాళ్లరేవు

నూతన మద్యం పాలసీ ప్రకారం తక్కువ ధరలతో మద్యం అందుబాటులోకి తీసుకొస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినా అమలు చేయడంలో విఫలమయ్యింది. తాళ్ళరేవు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాజులూరు, తాళ్లరేవు, కరప మండలాల్లో 18 మద్యం దుకాణాలు ఉండగా, 17 దుకాణాలు బుధవారం ప్రారంభమైనట్టు ఎక్సైజ్ సిఐ కె.కోటేశ్వర్ తెలిపారు. పాత బ్రాండ్ కలిగిన మద్యం సీసాలే ప్రతి మద్యం షాపులో దర్శనమిచ్చాయి. ప్రభుత్వం రూ.99కే మద్యం అందిస్తామని అనడంతో షాపుల వద్దకి మందుబాబులు బారులు తీరినా వారికి నిరాశే మిగిలింది. దీంతో మందుబాబులు అవాక్కాయ్యారు.

మెడికవర్‌లో వెన్నెముకపై అవగాహన

ప్రజాశక్తి-కాకినాడ

ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్‌లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ చందు లింగోలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న వెన్నెముక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి, వెన్నెముక ఆరోగ్యం యొక్క తీవ్రతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సరైన భంగిమ, క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన ఆహారం, సరైన నిద్ర ద్వారా ఆరోగ్యకరమైన వెన్నెముకను నిర్ధారించుకోవచ్చని డాక్టర్ చందు లింగోలు తెలిపారు. పేలవమైన భంగిమలో ఎక్కువసేపు కూర్చోవడం, ధూమపానం, స్టెరాయిడ్స్ తీసుకోవడం ఎముకలకు హానికరం, శుద్ధి చేసిన ఉత్పత్తులు కలిగి ఉన్న ఆహార పదార్థాలు హానికరమన్నారు. కాకినాడ మెడికవర్ హాస్పిటల్స్‌లో ఇప్పటివరకు వందకు పైగా వెన్నెముక శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్టు తెలిపారు. వెన్నెముక సమస్యలు చాలా సాధారణం అయినప్పటికీ నిర్లక్ష్యం చేయడం వల్ల తీవ్రమైన నొప్పి, నరాలు దెబ్బతినడం, వాటి పనితీరు కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. వ్యాధి తీవ్రత పెరగడానికి ప్రధాన కారణం మనకు అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సా విధానాలపై అవగాహన లేకపోవడమే అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అధునాతన ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీని అందుబాటులోకి తీసుకురావడం వల్ల మినిమల్లీ ఇన్వాసివ్ ప్రక్రియ ద్వారా శరీరానికి తక్కువ గాయంతో పాటు వేగంగా ఉపశమనాన్ని అందిస్తుందని వివరించారు. సెంటర్ హెడ్ సుభాకరరావు మాట్లాడారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న చందు

ఆకస్మికంగా నూకయ్య మాస్టారు మృతి

సామర్లకోట : బలుసులపేట అంబేద్కర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కె.నూకయ్య (54) తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. నిద్రలో ఉండగా నూకయ్య మాస్టారు మృతి చెందినట్టు ఎంఇఒలు వై.శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్య తెలిపారు. సౌమ్యునిగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న నూకయ్య మాస్టారు మరణం బాధాకరం అని వారన్నారు. నూకయ్య మృతి పట్ల మండల విద్యాశాఖధికారులు, కార్యాలయ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంఎల్ఎ యనమల దివ్య

అరబిందో సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-అన్నవరం

తొండంగి మండలం ఎవి నగరం గ్రామంలో గ్రామస్తుల సాగునీరు సమస్యను అరబిందో ఫార్మా పరిష్కరించడం అభినందనీయమని తుని ఎంఎల్ఎ యనమల దివ్య అన్నారు. బుధవారం ఎవి.నగరం గ్రామంలో అరబిందో తమ సిఎస్ఆర్ నిధులు రూ.కోటి 10 లక్షల వ్యయంతో 1.5 లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ఓవర్ ట్యాంకును యనమల దివ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మంచినీటి ట్యాంక్ నిర్మాణంతో గ్రామంలో ఎంతోకాలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం లభించిందని తెలిపారు. అరబిందో కంపెనీ ఈ మండలంలోని అనేక గ్రామాల్లో కొన్నేళ్లుగా రహదారులు, డ్రైనేజీలు, పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అరబిందో ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, సాంబశివరావు, టిడిపి నాయకులు యనమల రాజేష్, వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రయివేటు సుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మహిళ మతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయినవిల్లి మండలం వెలవల పల్లికి చెందిన నేదునూరి గంగరాజు, సావిత్రి(51) దంపతులు అమలాపురం వెత్సా వారి అగ్రహారంలో అపార్ట్మెంట్‌లో వాచ్‌మన్ గా పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. గత నెల 23న మోటారు సైకిల్‌పై ముమ్మిడివరం హోమియో ఆసుపత్రికి వస్తుండగా బొండాయి కోడు సమీపంలో ఎదురుగా వస్తున్న బొలిరో వాహనం ఢీ కొట్టింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ భార్య భర్తలను హుటాహుటిన అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. సావిత్రి బుధవారం తెల్లవారు జామున మృతి చెందింది. దీనిపై ముమ్మిడివరం ఎస్ఐ జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గోదావరిలో విద్యార్థి గల్లంతు

ప్రజాశక్తి- తాళ్లరేవు

గోదావరి అందాలను ఆస్వాదించడానికి వచ్చిన విద్యార్థుల విహార యాత్ర విషాదంగా మిగిలింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ గోపులంక పుష్కరాల రేవు ప్రాంతానికి విహార యాత్రకు వచ్చారు. గోదావరి ఇసుక తెన్నెలుపై తిరుగుతున్న సమయంలో రాజమండ్రి ఎవి.అప్పారావు రోడ్డుకు చెందిన గూతాని సాయి చంద్ర (21) కాలు జారి గోదావరిలో పడి గల్లంతయ్యాడు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

మద్యం బాటిల్స్ స్వాధీనం : వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామ శివారున అక్రమంగా మద్యం బాటిల్స్ తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఐ శివనాగు అరెస్టు చేశారు. ఆయన వద్ద నుంచి 14 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ శివ నాగు తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని బంగారయ్యపేట గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.10 వేలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు.

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మల్లిశాలలో బుధవారం పోలీసులు సారా బట్టీపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసి, ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. ఒకి వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతనిపై కేసు నమోదు చేశామన్నారు.

బైకుపై నుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన హుకుంపేట-రాంపాలెం రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోపవరం గ్రామానికి చెందిన జాలిపర్తి సుధీర్ సగ్గొండ ఆంధ్ర షుగర్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్య దుర్గశ్రీ అనారోగ్య సమస్యతో కరగపాడులోని పుట్టింటికి వెళ్లింది. బుధవారం సుధీరం సెలవు పెట్టి బైకుపై భార్య వద్దకు బయలుదేరాడు. హుకుంపేట-రాంపాలెం రోడ్డులో ప్రయాణిస్తుండగా బైకు అదుపుతప్పింది. దీంతో సుధీర్ కిందపడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో ఘటనా స్థలంలోనే సుధీర్(31) మృతి చెందాడు. భార్య దుర్గశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి రమేష్ బాబు

చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం కడియపులంకలో జరిగిన చోరీ కేసులోముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. కడియం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సెంట్రల్ జోన్ డిఎస్‌పి రమేష్‌బాబు ఈ వివరాలను వెల్లడించారు. కడియపు లంకకు చెందిన కర్రి వెంకటేశ్వరరావు ఇంట్లో జూన్ 18న చోరీ జరిగింది. తలుపులు బద్దలుకొట్టి బీరువాలో వున్న 108 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి వస్తువులు, రూ.1.08 లక్షల నగదును అపహరణక గురైంది. దీనిపై కడియం పోలీస్ స్టేషన్‌లో జూన్ 19న కేసు నమోదైంది. కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు, రాజమండ్రి సిసిఎస్ సిఐ వై.రాంబాబు, క్రైమ్ బ్రాంచ్ సిబ్బందితో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు.కడియపులంక జాతీయ రహదారి పక్కన గల చాకలి రేవు వద్ద గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగు గ్రామానికి చెందిన పిల్లి సురేష్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం తాతపూడికి చెందిన కాండ్రేగుల శ్రావణకృష్ణ అనుమానస్పదంగా తిరుగుచుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఇరువురు కొద్దికాలంగా చోరీలు చేస్తున్నట్టు విచారణలో గుర్తించారు. చోరీకి చేసిన బంగారు, వెండి వస్తువులను అనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన పోతంశెట్టి గోపాలకృష్ణ వద్ద ఉంచినట్లు అంగీకరించారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో రెండు చోరీలు, ప్రకాశం జిల్లా దర్శి, బాపట్ల జిల్లా చందోలులో చోరీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి 129 గ్రాములు బంగారపు ఆభరణాలు, 7.810 కిలోల వెండి వస్తువులను రికవరీ చేశామన్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

వైసిపి రౌడీల ఆగడాలను సహించేది లేదు

ప్రజాశక్తి-కాకినాడ

క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ వనమాడి

కాకినాడ నగర ప్రజలు వైసిపి పార్టీని చీకొట్టి తరిమికొట్టినా వైసిపి గుండాల రౌడీలలో మార్పు రాలేదని, వారి ఆగడాలను సహించేది లేదని కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పేర్కొన్నారు. దుమ్ములపేట ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సీరం చిన్నా, కోండ్రు తాతారావుపై వైసిపి నాయకులు మారణాయులతో అర్ధరాత్రి దాడి చేయగా, జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని ఆయన బుధవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో కాకినాడ నగరాన్ని గుండాలు రౌడీలు పాలనగా తయారు చేశారని, ప్రభుత్వం మారినా వారిలో గూండాల సంస్కృతి మారలేదని, సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ సమాచారాన్ని పోస్ట్ చేస్తున్నారని సీరం చిన్న, కోండ్రు తాతరావుపై గత వైసిపి ప్రభుత్వం అనేక అక్రమ కేసులు బనాయించి వేధించిందన్నారు. నేడు జగన్ గత పాలనలో చేసిన ఆగడాలను అక్రమాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని కక్షగట్టి అర్ధరాత్రి సమయంలో వైసిపి గూండాలు పేర్ల దుర్గారావు, వాసుపల్లి కృష్ణ, పేర్ల వెంకటేష్, దాసరి సతీష్, తిరిది నూకరాజు కొంతమంది అనుచరులతో కలిసి సిరం చిన్న, కొండ్రు తాతారావుపై దాడి చేసి చంపే ప్రయత్నం చేయగా చుట్టుపక్కల ప్రాంతాల వారు చేరుకోవడంతో పరారయ్యారన్నారు. వారి తలకు తీవ్ర గాయాలయ్యాయని, కాకినాడ నగరంలో హత్య రాజకీయాలకు ప్రేరేపిస్తున్న వైసిపి నాయకులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, ఏరిపిల్లి రాము, కోమటి మసేనమ్మ, కోమటి నూకరాజు, చోడిపిల్లి ప్రేమనందం, ఎరిపిల్లి సత్తిబాబు, అర్జల్ల దాసు, తిరిది ఎల్లయ్యమ్మ, దూడ పావనిపాల్గొన్నారు.

గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ వివాదంపై చర్చలు

ప్రజాశక్తి-తాళ్లరేవు

చర్చలు జరుపుతున్న తహశీల్దారు త్రినాథరావు

పోలేకుర్రు పంచాయతీ సుంకటరేవులో గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ పనులను గ్రామస్తులు అడ్డుకున్న నేపథ్యంలో బుధవారం గ్రామస్తులతో తహశీల్దారు త్రినాథరావు చర్చలు జరిపారు. ప్రజల తరపున పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, టిడిపి నాయకులు జక్కల ప్రసాద్ బాబు, నిమ్మకాయల మూర్తి మాట్లాడారు. జనావాసాల మధ్య గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పనులు నిర్వహిస్తున్న పైప్‌లైన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్, పిఐఎల్ హర్యానా సిటీ గ్యాస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడారు. పిఐఎల్ కార్పొరేట్ ఎఫైర్స్ అధికారి ప్రకాష్ మాట్లాడారు. సిఎస్ఆర్‌లో భాగంగా గ్రామానికి అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడానికి, గ్రామాభివృద్ధికి పిఐఎల్ సహకరిస్తుందని తెలిపారు. పోలేకుర్రు మాజీ సర్పంచ్ దడాల బుజ్జిబాబు మాట్లాడుతూ రిలయన్స్ పైపులైను ద్వారా పోలేకుర్రు పంచాయితీ సుంకటరేవు నుంచి యానాంకు గ్యాస్ పైప్‌లైన్ వేస్తున్నందున రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు లేకుండా చర్చలు ఏ విధంగా జరుపుతారని ప్రశ్నించారు. రిలయన్స్ ప్రతినిధులను రప్పించాల్సిందిగా పిఐఎల్ అధికారులను తహశీల్దారు త్రినాథరావు ఆదేశించారు. దీంతో చర్చలు అర్ధాంతరంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పిఐఎల్ ప్రతినిధులు ధర్మారావు, త్రినాథరావు, ఖాజావలీ, సిటీ గ్యాస్ ప్రతినిధులు రాధాకృష్ణ, పలువురు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

భవిత ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి- కడియం

మండల కేంద్రమైన కడియంలోని భవిత కేంద్రంలో డిస్లెక్సీయ అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా కడియం హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మణికుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్లో గల నిర్దిష్ట అభ్యాసన వైకల్యాలను గుర్తించి ఉపాధ్యాయులతో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం కడియంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 వై.నాగేశ్వరరావు, భవిత ఉపాధ్యాయులు కృష్ణవేణి, లోవకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కడియం లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం ఎఎన్‌సి వైద్య సేవల కోసం వచ్చిన 150 మంది గర్భిణులకు పౌష్టికాహారంతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడారు. పెద్దాపురం పట్టణానికి చెందిన గ్రంధి రాజేష్, స్వప్న దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఈ భోజనాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రాజేష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

మినుము పంటపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గండేపల్లి

మినుము పంటపై రైతులు సరైన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు. యల్లమిల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మినుములు పంటలో పూత దశలో మారుక మచ్చలు పురుగు చేసే నష్టం, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ ఉదయ్, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ఎరువుల పరిశ్రమ వద్దంటూ వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

సెప్టిక్ వ్యర్థాలతో ఎరువులు తయారు చేసే పరిశ్రమ తమ నివాసాల వద్ద ఏర్పాటు చేయవద్దంటూ నాలుగు ప్రాంతాలకు చెందిన ప్రజలు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యను కలిసి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు శివారులో గణేష్ కాలనీని ఆనుకుని సెప్టిక్ వ్యర్థాలతో ఎరువులు తయారు చేసేందుకు పరిశ్రమ ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిసి గణేష్ కాలనీ, యానాదుల కాలనీ, అంబేద్కర్ కాలనీ, బ్రౌన్ ప్రాంతాలకు చెందినన ప్రజలు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పల కొండ, కాలనీల నాయకులు కచ్చా రాజు, పోలిమాటి ప్రసాద్, నూతలపాటి అప్పారావు, గొల్లపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ మర్రి శేషారావు, చెక్కా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం భవిత కేంద్రంలో వికలాంగ విద్యార్థుల కోసం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును బుధవారం నిర్వహించారు. భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఎం.శిరీష మాట్లాడుతూ ప్రతి బుధవారం నిర్వహించే ఫిజియోథెరపీని వికలాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. మానసిక వికలాంగులు, చదువులో వెనుకబడిన విద్యా ర్థులు ప్రతిరోజు భవిత స్కూల్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

కారుపై పడిన విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి స్థానిక యార్రా గార్డెన్ లోని చెట్టు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ స్తంభం విరిగి కారుపై పడింది. కారు పూర్తిగా ధ్వంసం అయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

ప్రత్తిపాడులో యనమల కృష్ణుడు పర్యటన

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

రాచపల్లి గ్రామంలో తుని ఎఎంసి మాజీ చైర్మన్ వైసిపి నేత యనమల కృష్ణుడు బుధవారం పర్యటించారు. మండల వైస్ ఎంపిపి ఏనుగు శ్రీను తండ్రి గురుపాదం ఇటీవల మరణించడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణుడు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాకపోయినప్పటికీ కార్యకర్తలు అందరికీ ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానన్నారు. అనంతరం వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి వరుపుల సుబ్బారావు తనయుడు వరుపుల సూరిబాబు శ్రీను కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు రామిశెట్టి నాని, సారిపల్లి గంగరాజు, సుంకర చక్ర రావు, బొడ్డు చిన్న, మర్రి చంద్రరావు, నేదుళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-పిఠాపురం

వర్మాస్ కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిఎస్‌సి అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయనుందన్నారు. దానికి అనుగుణంగా పిఠాపురం నియోజకవర్గంలో పేద నిరుద్యోగ యువతీ యువకుల కోసం వర్మాస్ కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకినాడ శ్రీబ్రహ్మాస్ కోచింగ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించే ఈ శిక్షణలో అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేర్ల నమోదు ఇతర వివరాలకు స్థానిక రాజు గారి కోటలో ఉన్న టిడిపి కార్యాలయంలో, లేదా 8978869999లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో కొండేపూడి ప్రకాష్, అల్లవరపు నగేష్, కేతవరపు సత్య యేసు కృష్ణ, నల్లా శ్రీనుఉన్నారు.

డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయంలో విప్లవం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

డ్రోన్ టెక్నాలజీ వినియోగం వ్యవసాయ రంగంలో విప్లవం అని ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి బుజ్జి అన్నారు. మండలంలోని పెద్దనాపల్లిలో వ్యవసాయ శాఖ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ డ్రోన్ వినియోగం వల్ల రైతుకు కూలీల కొరత, పురుగు మందులు, ఎరువులు పిచికారీ ఖర్చు తగ్గుతుందన్నారు. ఐదుగురు కూలీలు చేసే పనిని ఒక డ్రోన్ తక్కువ సమయంలో పూర్తి చేస్తుందని తద్వారా రైతుకు సమయం ఆదావుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి, ఉద్యానవన అధికారి డి.శ్రీవల్లి పాల్గొన్నారు.

పిడుగు పాటుతో గాయాలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఖండవల్లి దళితపేటలో పిడుగుపాటుకు గురై వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ఉరుములతో కూడిన భారీ వర్షం పడింది. ఈ సమయంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. చెట్టుకు సమీపంలో ఉన్న విప్పర్తి గంగాధరరావు(45) విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం నిమిత్తం తణుకు సాయి శ్వేత హాస్పిటల్‌కు తరలించారు ప్రస్తుతం ఆయన కాళ్లు, చేతులు పనిచెయడం లేదని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్టు తహశీల్దార్ డి.అచ్యుతకుమారి తెలిపారు

ప్రమాదకరంగా ద్రాక్షారామం-యానాం రహదారి

- నిత్యం ప్రయాణికులకు గాయాలు
- భారీ వర్షాలకు మరింత ఛిద్రం

కోలంక వద్ద పాడైన ద్రాక్షారామం-యానాం రోడ్డు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం నుంచి యానాం వెళ్లే మెయిన్ రోడ్ ప్రమాదకరంగా తయారయింది. ఈ రోడ్డు వేలయం పేట నుంచి ఎర్రపోతవరం, బాలాంతరం, కుయ్యేరు, కోలంక గొప్పిరేవు, ఉప్పు మిల్లు గ్రామాల మీదుగా యానాం వరకు సుమారు 20 కిలోమీటర్లు పొడవు ఉండే మెయిన్ రోడ్డు గత ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో పలుచోట్ల ప్రమాదకరంగా తయారైంది. రాత్రి సమయంలో ముఖ్యంగా ఎర్ర పోతవరం లాకులు వద్ద రోడ్డు పంట కాలవ వైపు కుంగి పోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. రాత్రి సమయంలో ఈ రోడ్డుపైప్రయాణించాలంటేనే ప్రయాణికులు భయపడిపోతున్నారు. రామచంద్రపురం నుంచి ద్రాక్షారామం మీదగా యానాం వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. దీంతో రాత్రి పగలు ఈ రహదారి నిత్యం ప్రయాణికులతోనూ , బస్సులు లారీలతోనూ ఈ మెయిన్ రోడ్డు రద్దీగా ఉంటుంది. రాత్రి సమయంలో ఈ మెయిన్ రోడ్డు వెంబడి లైట్లు కూడా లేకపోవడంతో మరింత ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. గత ఐదేళ్లుగా ఈ రహదారిని అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించు కోకపోవడంతో సమస్య నేటికీ పరిష్కారం కాలేదు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు అభివృద్ధికి నోచుకోలేదు. ఎన్నికల ముందు ద్రాక్షారామం నుంచి రామచంద్రపురం ఏడు కిలోమీటర్లు మేర రోడ్డు అభివృద్ధి చేసినా మిగిలిన 18 కిలోమీటర్లు నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ప్రస్తుతం వర్షాలు భారీగా కురవడంతో ఈ రోడ్డు మరింత దారుణంగా తయారైంది. సుమారు 20 నుంచి 30 గ్రామాలకు ఉపయోగపడే మెయిన్ రోడ్డు ను వెంటనే ఆధునికీకరించాలని, కనీసం మరమ్మతులైన చేపట్టాలని పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎర్రపోతవరం-బాలాంత్రం మధ్య కుంగిన రోడ్డు

కనీస మరమ్మతులు చేపట్టాలి

ద్రాక్షారామం నుంచి యానాం వరకు వెళ్లే మెయిన్ రోడ్డు ప్రమాదపరితంగా ఉంది. వెంటనే కనీసం మరమ్మతులు చేపట్టాలి. ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలి. కూటమి ప్రభుత్వం రోడ్లపై దృష్టి సారించాలి. అన్ని రోడ్లు ఆధునికీకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

- డాక్టర్ పివి.సత్యనారాయణ, ద్రాక్షారామం

మరమ్మతులు చేపట్టేందుకు ఆదేశాలు

ద్రాక్షారామం నుంచి యానాం వరకు పాడైపోయిన రోడ్డు మరమ్మతులు చేయాలని జెఇలకు ఆదేశాలు ఇచ్చాము. ఎర్రపోతవరం వద్ద గ్రావెల్ వేయించి భారీగా ఏర్పడిన గోతులను పూడ్చేందుకు చర్యలు చేపడతాము. అదేవిధంగా రామచంద్రపురం నుంచి యానాం రోడ్డు బాలాంత్రం వరకు తమ పరిధిలో ఉంది. బాలాంత్రం నుంచి యానాం వరకు కాకినాడ డిఇ పరిధిలో ఉందని మిగిలిన రోడ్డును వారు పర్యవేక్షించి ఆధునికరించాల్సిన అవసరం ఉంది .

- డి.సూర్యనారాయణ, ఆర్ అండ్ బి డిఇ

రహదారులను ఆధునికీకరించాలి

ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టిన అభివృద్ధి పనులు కానరావడం లేదు. కనీసం రోడ్లను మరమ్మతు చేపట్టకపోవడం శోచనీయం. అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే రోడ్లను ఆధునికీకరించాలి. మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నా.

- యాట్ల నాగేశ్వరరావు, మైనార్టీ బిసి సంఘం నాయకుడు

ప్రసన్నకు పలువురి అభినందన

ప్రజాశక్తి - ఆలమూరు

హోమియో కోర్సులో ప్రసన్న విజయలక్ష్మి శేషశ్రీ డిగ్రీ పట్టా సాధించింది. ఈ సందర్భంగా ఆమెకు బుధవారం పలువురు అభినందనలు తెలిపారు. వివరాలు ఇవి.. ఆలమూరు మండలంలోని బడుగువానిలంకకు చెందిన టిడిపి నేత దూలం రాంబాబు, వెంకట కనక దుర్గ దంపతుల కుమార్తె ప్రసన్న విజయలక్ష్మి శేషశ్రీ బెంగళూరులోని భగవాన్ బుద్ధ హోమియోపతి మెడికల్ కాలేజీలో హోమియో కోర్సులైన బిహెచ్ఎంఎస్ విద్య నభ్యసించింది. ఉన్నత శ్రేణిలో ఆమె రాణించి బుధవారం డిగ్రీ పట్టాతో సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచింది. దీంతో మండల ప్రముఖులు ప్రసన్నను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

CHANGE OF NAME

KOMMANA MOULI, S/o. Veerraju, D.No. 46-5-17, Uppu Street, Jampeta, Rajamahendravaram Urban, E.G.District, A.P. I have changed my name from **KOMMANA MOULI SRI VENKATA SIVA GANESH POTHURAJU** (Old Name) to **KOMMANA MOULI** (New Name). Hence forth Iam being called **KOMMANA MOULI,** S/o. Veerraju, for all purpose.

పాఠశాలను సందర్శించిన అధికారుల బృందం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పిఎంశ్రీ పథకం కింద జరుగుతున్న క్రీడా మైదానంలోని పనులను బుధవారం జిల్లా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ. మధుసూదన్ రావు తదితర అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మధుసూదన్‌రావు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల రక్షణకై తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం పనితీరును పరిశీలించి, రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి టి.రాంబాబు, ఐఇడిఎస్ఎస్ అధికారి ఎంవివి.సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి పి.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు, ఉపాధ్యాయులు జి.సాయి శ్రీనివాస్. వై.ఫణికుమార్, డి.సత్య నారాయణ ఆయన వెంట ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న అధికార బృందం

నేడు కలెక్టరేట్‌లో వాల్మీకి జయంతి

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'మహర్షి వాల్మీకి జయంతి'ని రాష్ట్ర స్థాయి వేడుకగా నిర్వహించాలని నిర్ణయించింది. జిల్లా స్థాయిలో వాల్మీకి జయంతి'ని ఈ నెల 17న గురువారము ఉదయం 10.30 గంటలకు అమలాపురం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహిస్తారని కలెక్టరేట్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అందరు ,ప్రజా సంఘనాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఉపాధ్యాయుడిపై విచారణ

ప్రజాశక్తి -గోకవరం

విద్యార్థుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదు మేరకు రంప ఎర్రంపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయునిపై డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ పీడీ విజయలక్ష్మి బుధవారం విచారణ నిర్వహించారు. అనంతరం హైస్కూల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులు హాజరు పట్టిని, ఉపాధ్యాయుల హాజరు పట్టీలను పరిశీలించారు. స్కూల్ రిజిస్టర్లను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు, ఐసిడిఎస్ అధికారులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునిపై విచారణ చేపట్టిన జిల్లా ఉన్నతాధికారులు

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు: కాకినాడ

O.S.No.235/2015లో I.A.No.5/2022 మరియు I.A.No.152/2024

Between

పెద్దిరెడ్డి వీరబోసు ... పిటీషనర్/3వ డిఫెన్‌డెంట్

మరియు

పెద్దిరెడ్డి సత్యన్నారాయణ వగైరాలు ... రెస్పాండెంట్లు/ప్లెయిన్‌టిఫ్/ డిఫెన్‌డెంట్లు 1,2&4

R3 పెద్దిరెడ్డి నారాయణ దాస్

S/o. హనుమంతరావు, సాయిబాబా గుడి ప్రక్కన, C/o రెడ్డిపల్లి సత్యన్నారాయణ, పంచాయతీ ఆఫీస్ ప్రక్కన, కొవ్వాడ, కాకినాడ రూరల్ మండలం

పై నెంబరు దావాలో పిటీషనర్ దాఖలు చేసిన ఆర్డర్ 9 రూల్ 7 పిటీషను అనగా I.A.No.5/2022లోను మరియు కౌంటర్ క్లయిము దాఖలు చేయుటకు వేసిన I.A No.152/2024లోను మీరు 3వ రెస్పాండెంట్ అయ్యి వున్నారు. శ్రీ కోర్టువారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ల పిటీషన్లు **ది. 25-10-2024**వ సం॥ తేదీన వాయిదా అయివున్నది కావున మీరు పై తేదిన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం.10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పై పిటీషన్లు తమ పరోక్షమున తీర్మానము చేయబడు నని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

"By Court Order"

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్, డోర్‌నెం. 12-1-40, జవహర్ వీధి, కాకినాడ ఫోన్: 98483 14081

కాకినాడ
4-10-2024

In the Court of the Junior Civil Judge, Alamuru
O.S. No. 57/2021

Between:

తమ్మా వరలక్ష్మి -వాది

AND

1. మెర్ల రామకృష్ణ
2. మెర్ల సత్యనారాయణ
3. మెర్ల మధు -ప్రతివాదులు

పై నెంబరు O.S. No. 57/2021 గ్రంధములో పై వాది పరిహార నిమిత్తం పై కోర్టులో మీపై అనగా 2, 3 ప్రతివాదులతో పాటు 1st ప్రతివాదిపై దావాను దాఖలు చేయగా సదరు కోర్టు వారు 1st ప్రతివాదిపై సదరు కోర్టు వారు అనేక పర్యాయములు దావా, IA పిటీషన్లు సమన్లు మీకు కోర్టు నుండి పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారని, అందుపై శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు అమలు జరుపుటకు **29-10-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో దాఖలు చేయగలరు. లేని యెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా ఉత్తర్వులు చేయగలరు.

బి.లక్ష్మీదేవి
బి.మహేశ్వరరావు
అడ్వకేట్స్, ఆలమూరు
సెల్: 9908807078
9908945573

ఆలమూరు
14-10-2024